

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

శనివారం
28-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 95

MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10



# కల్యాణ వైభోగమే

## కన్నుల పండువగా శ్రీ సీతారామచంద్రుల కల్యాణం

- వీక్షించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు
- ఉదయం నుంచే కిటకిటాలాడిన ఆలయాలు
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు
- స్వామివారి దర్శించుకున్న జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు
- మార్మోగిన రామా నామస్మరణ
- మెదక్ జిల్లా వ్యాప్తంగా వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

లోపలి పేజీల్లో

తీరొక్క పందిళ్లు.. మేళతాళాల చప్పుళ్లు... ఎదుర్కోళ్లు, పూజారుల వేద మంత్రాలు... భక్తుల జయజయధ్వానాల నడుమ శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి అన్ని ఆలయాల వద్ద భక్తులు బారులు తీరగా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణం నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కల్యాణం అనంతరం స్వామివారి తలంబ్రాల కోసం పోటీ పడ్డారు. మెదక్ లోని శ్రీ కోదండ రామాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని దేవతామూర్తులకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్రెడ్డి పాల్గొని స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమస్త మానవాళికి ఆదర్శపురుషుడైన జగదభిరాముడి కల్యాణ వేడుకలు కడు రమణీయంగా సాగాయి.

మెదక్ ప్రతినిధి, మార్చి27(సిరి న్యూస్)

## గ్యాస్ ఇంధనం సరఫరాపై
# వదంతులు నమ్మొద్దు

- వాస్తవాలను గ్రహిద్దాం, ఆందోళనను వీడుదాం
- అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు
- అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి
- మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు
- మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు చేశాం
- 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు పెట్టాం
- ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254 ను సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

3






# దశాబ్దాల నిరీక్షణకు తెర !?

6




- జనరల్ వైపు ఆందోల్ నియోజకవర్గం
- 59 ఏళ్లుగా ఎస్సీ రిజర్వుడ్
- రిజర్వేషన్ నుంచి విముక్తి పొందేనా ?
- ఆందోల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం
- రిజర్వేషన్ ముగింపు వార్తలతో హర్షాతిరేకాలు

రాజకీయ వర్గాల్లో నియోజకవర్గాల పునర్విభజన హట్ టాపిక్గా మారింది. రానున్న సాధారణ ఎన్నికలకు ముందే డీ లిమిటేషన్ జరుగుతుందనే సమాచారంతో చిన్నా, పెద్దా తేడా లేకుండా రాజకీయ నాయకులు పునర్విభజన గురించే చర్చ జరుగుతుంది. రాష్ట్రంలో 2011 జనాభ ప్రాతిపదికన పునర్విభజన జరిగితే సంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తుండగా అందులో 59 ఏళ్లుగా ఎస్సీ రిజర్వుడుగా ఉన్న అందోలు జనరల్ గా మారనుందని స్థానికులు అంచనా వేస్తున్నారు.

అందోలు, (సిరి న్యూస్)

# కళ్యాణ వైభోగమే..

- చిట్కుల్ లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం
- నీలం మధు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు
- స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు సమర్పణ
- భారీగా హాజరైన భక్త జనులకు స్వామి వారి ముత్యాలు పంచిన నిర్వాహకులు
- అలరించిన సంగీత కార్యక్రమాలు.
- భక్తి గీతాలకు మహిళలతో కలిసి కోలాటం ఆడిన నీలం మధు దంపతులు
- నీలం దంపతులను ఘనంగా సన్మానించిన జి టి న్ కాలనీ వాసులు



**పటాన్ చెరు, మార్చి 27, (సిరి న్యూస్):** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని చిట్కుల్ జి టి ఎన్ కాలనీలో శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ సహకారంతో కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా కొనసాగాయి. నీలం మధు సొంత నిధులతో నిర్మించిన ఈ ఆలయంలో గత ఐదు రోజులుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. జలధివాసం, ధాన్యాధివాసం వంటి క్రతువులతో పాటు లోక కళ్యాణం కోసం నిర్వహించిన హోమాలు, యజ్ఞ యాగాదులతో చిట్కుల్ గ్రామం భక్తి పారవశ్యంలో మునిగి పోయింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన స్వామివారి విగ్రహాలకు మహా కుంభాభిషేకం నిర్వహించి, భక్తుల సందర్శనార్థం ఆలయాన్ని సిద్ధం చేశారు. శ్రీరామ నవమి రోజున అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. నీలం మధు ముదిరాజ్ దంపతులు తమ స్వగృహం నుంచి పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను ఊరేగింపు గా తీసుకుని వచ్చి స్వామి వార్లకు సమర్పించి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు. సీతారాముల విగ్రహాలను చూడ ముచ్చటగా అలంకరించి ముత్యాల తలంబ్రాలతో సాగిన ఈ కళ్యాణ ఘట్టం భక్తులకు కనువిందు చేసింది. ఈ మహత్తర కార్యక్రమానికి భక్త జనసంద్రం పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఏర్పాటు చేసిన సంగీత విభావరిలో గాయని భవాని ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన గీతాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. ఆలయ ప్రాంగణమంతా జైశ్రీరామ్ నినాదాలతో మార్మోగి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ప్రముఖ గాయని గాయకులు ఆలపించిన భక్తి పాటలకు మహిళలతో కలిసి నీలం మధు దంపతులు కోలాటం ఆడి ఉత్సాహం పెంచారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామస్తులందరి సహకారంతో నూతన ఆలయ నిర్మాణం పూర్తి కావడం, సీతారాముల ప్రతిష్టాపన జరగడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తోందని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, శాంతిని పెంపొందిస్తాయని తెలిపారు. ఆ సీతారాముల దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# శ్రీరామనవమి సందర్భంగా రామచంద్రాపురం డివిజన్‌లో భక్తి సందడి

- శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి దంపతులు

**రామచంద్రాపురం, మార్చి 27 (సిరి న్యూస్):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రామచంద్రారెడ్డి నగర్ శివాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి శ్రీ సీతారామాంజనేయ దేవతల విగ్రహాల ఊరేగింపును ఆలయ శాశ్వత అధ్యక్షులు వెన్నవరం రాజేశ్వర్ రెడ్డి గృహం నుండి శివ ఆంజనేయ స్వామి ఆలయం వరకు ఘనంగా నిర్వహించారు. భక్తుల హర్షధ్వానాల మధ్య ఊరేగింపు కొనసాగగా అనంతరం ఆలయంలో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మన్ భూపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆదర్శ్ రెడ్డి దంపతులు కళ్యాణంలో కూర్చొని దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, మ్యాక్ సొసైటీ, అన్నమయ్య కాలనీ, ఓల్డ్ ఎం.ఐ.జి ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని శ్రీరాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం, అశోక్ నగర్, మయూరి నగర్, జ్యోతి నగర్ మరియు కాకతీయ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొని భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, ప్రజా ప్రతినిధులు, కాలనీల అధ్యక్షులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# కమనీయం రాములోరి కళ్యాణం

## ప్రధాన వీధుల గుండా పల్లకి సేవలో ఊరేగింపు

- పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్ దంపతులు
- భక్తులతో కిటకిటలాడిన కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం
- పెండ్లి తంతును వీక్షించి తరించిన భక్తజనం



**గుమ్మడిదల, మార్చి 27 ( సిరి న్యూస్ ):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. ముఖ్యంగా పారిశ్రామికవాడలోని శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణోత్సవం భక్తులను ఆకట్టుకుంటూ అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవం భక్తులకు కనుల పండుగగా నిలిచింది. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శ్రీరామ జయ రామ జయ జయ రామ నామస్మరణతో ఆలయం మారుమోగగా, భక్తజనుల హర్షధ్వానాల మధ్య సీతా రాముల పరిణయోత్సవం ఘనంగా సాగింది. భజన బృందాల కీర్తనలు కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చాయి.

### పల్లకి సేవలు గ్రామంలో ఊరేగింపు

కళ్యాణోత్సవానికి ముందు స్వామివారి పల్లకి సేవను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఇంటి నుండి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి సమీపంలోని గుట్టపై తీసుకపోయి ఎదురుకోళ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు.

### భక్తుల శ్రీరామ నామస్మరణతో కళ్యాణోత్సవం

ఆకాశమే పెండ్లి పందిరిగా ఏర్పాటు చేసిన మండపంలో భూదేవి పెళ్లి మండపంగా భావిస్తూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సీతమ్మవారితో శ్రీరాములవారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నరసింహాచార్యులు, రంగనాథాచార్యులు, అచ్యుతాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ దంపతులతో పాటు కౌన్సిలర్ పద్మ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కళ్యాణంలో పాల్గొన్న దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు గుమ్మడిదలతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

### చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు

కళ్యాణ రామచంద్రస్వామి కళ్యాణో కార్యక్రమాన్ని తిలకించేందుకు గుమ్మడిదలతో పాటు మొక్కల గ్రామాల ప్రజలు ఇంటికెందుకు తరలివచ్చారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు మూడు చింతల నరేందర్ రెడ్డి, పద్మ, ప్రమీల, చక్రపాణి, కత్తుల రమేష్, కుమార్ గౌడ్, జైపాల్ రెడ్డి, విజయలక్ష్మి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చుక్కయ్య, కోశాధికారి పోచుగారి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తులసీదాస్, ఉపాధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, కాళ్ళకంటి రవీందర్ రెడ్డి, బిచ్చగారి రాంరెడ్డి, పడమటి చంద్రారెడ్డి, బక్క సత్యనారాయణ, నర్సింలు, ఎల్లంకి అశోక్, కావాలి ప్రభాకర్ యాదవ్, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, మహిపాల్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్ యువ నాయకుడు యాడారం సాయి హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### భక్తులకు అన్నదానం కార్యక్రమం

కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. స్థానిక హారిక డ్రగ్స్ పరిశ్రమ యాజమాన్యం అన్నదానానికి సహకరించగా ఎండ తీవ్రత దృష్ట్యా ఇందెల సురేందర్ రెడ్డి బట్టర్‌మిల్క్‌ను పంపిణీ చేశారు. చిమ్ముల దేవేందర్ రెడ్డి, మేకల భాస్కర్, కౌన్సిలర్ విజయలక్ష్మి స్థానిక ఫిల్టర్ యజమానులు తాగునీటిని అందించి భక్తులకు సౌకర్యం కల్పించారు.





# గ్యాస్ ఇంధనం సరఫరాపై వదంతులు నమ్మొద్దు



- వాస్తవాలను గ్రహిద్దాం, ఆందోళనను వీడుదాం.
- అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు
- అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలి
- మెదక్ జిల్లాలో ఎటువంటి గ్యాస్, ఇంధనం కొరత లేదు
- మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు చేశాం
- 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు పెట్టాం
- ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 9391942254 ను సంప్రదించవచ్చు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ ప్రతినిధి, మార్చి27(సిరి న్యూస్) మెదక్ జిల్లాలో గ్యాస్ సిలిండర్ల ఇంధనం సరఫరా విషయంలో ఎక్కడా కొరత లేదని, బుకింగ్ చేసుకున్న వారికి యధావిధిగా డెలివరీ జరుగుతుందని వదంతులు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. పెట్రోల్,డీజిల్,ఎల్.పి.జి కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని కలెక్టర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సరఫరా కూడా సమృద్ధిగా ఉందని తెలిపారు. రోజుకు సగటున 3000 సిలిండర్లు బుక్ అవుతుండగా, వాటికి 100 శాతం డెలివరీ జరుగుతోందన్నారు. అదనంగా జిల్లాలోనీ గ్యాస్ గోదాముల్లో సుమారు 3500 సిలిండర్లు నిల్వ ఉండగా, మరో 6500 సిలిండర్లు ట్రాన్సిట్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.మెదక్ జిల్లాలో పెట్రోల్, డీజిల్ మరియు వంట గ్యాస్ సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో మొత్తం 87 పెట్రోల్ బ్యాంకులు మరియు 16 ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలు సక్రమంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు. జిల్లాలో ప్రతిరోజు సుమారు 90 కిలోలీటర్ల పెట్రోల్ మరియు 110 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉండగా, ప్రస్తుతం మెదక్ జిల్లాలో 550 కిలో లీటర్ల పెట్రోల్ మరియు 644 కిలోలీటర్ల డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సరఫరా యంత్రాంగం నిరంతరంగా కొనసాగుతున్నందున ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కొన్ని పెట్రోల్ బంకుల వద్ద కనిపిస్తున్న క్యూలు వదంతుల కారణంగా ప్రజలు అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్లే ఏర్పడుతున్నాయని తెలిపారు.అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను అరికట్టేందుకు సివిల్ సప్లైస్, రెవెన్యూ, లీగల్ మెట్రాలజీ మరియు పోలీస్ శాఖల సంయుక్త బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెదక్ జిల్లాలో పలు హోటల్లు రెస్టారెంట్ల యజమానులు గృహ అవసరాల కోసం (ఇళ్లలో) వాడే 14.2 కేజీల సిలిండర్లను, హోటళ్లు, రెస్టారెంట్లు వ్యాపార సంస్థలలో వాడటాన్ని గుర్తించి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ పౌర సరఫరాల శాఖ, పోలీస్, రెవిన్యూ ఆధ్వర్యంలో బృందాలు మెదక్ పట్టణంలో పలు హోటళ్లు రెస్టారెంట్లలో విస్తృత తనిఖీలు నిర్వహించి 134 సిలిండర్లను సీజ్ చేసి 83మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.మెదక్ జిల్లాలో ప్రజలు గమనించాల్సిన విషయం ఏమిటంటే వాహనా ల్లో ఇంధనం తక్కువగా ఉంటే తప్ప బంకు లకు వెళ్లొద్దన్నారు.. ముఖ్యంగా వాట్సాప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్ ఫాంలలో వచ్చే ధృవీకరించని వార్తలను ఇతరులకు పంపవద్దన్నారు.. ప్రభుత్వం లేదా చమురు కంపెనీల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మండి అన్నారు.వదంతులను నమ్మకుండా సంయమనం పాటిస్తే, ఈ క్యూలైన్లు మాయమవుతాయి. మన భయం వ్యాపారులకు లాభం కావచ్చు, కానీ సామాన్యుడికి మాత్రం సమ యం, డబ్బు వృధానే. కాబట్టి గ్యాస్ ఇంధనం కొరత లేదు కాబట్టి ప్రజలందరూ సమన్వయం పాటించాలని తెలిపారు.

## జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగిన రామచంద్రారెడ్డి నగర్

- శ్రీరామనవమి సందర్భంగా భక్తి పారవశ్యంలో ఘనంగా శోభాయాత్ర
- -వెన్నవరం మల్లారెడ్డి ఆధ్వర్యంలో భారీగా పాల్గొన్న భక్తులు
- -మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ జెండా ఊపి ప్రారంభం



**రామచంద్రాపురం, మార్చి 27, (సిరి న్యూస్):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు వెన్నవరం మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శోభాయాత్ర భక్తి శ్రద్ధల మధ్య అట్టహాసంగా జరిగింది. రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. శ్రీరాముల విగ్రహాలతో ప్రారంభమైన ఈ శోభాయాత్రలో కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజనలు, మంగళ వాయిద్యాలు, "జై శ్రీరామ్" నినాదాలతో కాలనీ వీధులు మారుమోగాయి. శోభాయాత్ర సందర్భంగా భక్తులు శ్రీరాముని నామస్మరణతో ఉత్సాహంగా పాల్గొన్నారు. శోభాయాత్ర రామచంద్రారెడ్డి నగర్ కాలనీ ప్రధాన వీధుల గుండా ఘనంగా సాగింది. పలుచోట్ల భక్తులు హారతులు పట్టి స్వాగతం పలికారు. మహిళలు కోలాటాలు ఆడుతూ కార్యక్రమానికి మరింత శోభ తీసుకొచ్చారు. యువత భారీగా పాల్గొని శోభాయాత్ర విజయవంతం చేశారు. అనంతరం శోభాయాత్ర ఆలయానికి చేరుకుని శ్రీరాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరాములను దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తి పారవశ్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కాలనీ కమిటీ సభ్యులు, యువత, భక్తులు కీలక పాత్ర పోషించారు. శ్రీరామనవమి సందర్భంగా రామచంద్రారెడ్డి నగర్ కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది.



## ఉసిరిక పల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాములోరి కళ్యాణోత్సవం

- పూజలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**శివంపేట మార్చి 27 (సిరి న్యూస్)** శివంపేట మండలం ఉసిరికాపల్లి శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కళ్యాణ్ఉత్సవం కనుల పండుగగా సాగింది. గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలు శ్రీరామ మందిరాల్లో కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ఉసిరికాపల్లి గ్రామ సర్పంచ్ మర్రి సుజాత కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ మహేశ్వరి సురేందర్ రెడ్డి దంపతులు, గ్రామ పెద్దలు శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండలంలోని టిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్,, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,జనార్దన్ రెడ్డి వేణు, నీరుడి కృష్ణ,అశోక్ సదుల, గ్రామంలోని యువకులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

- భక్తి శ్రద్ధలతో శ్రీరామనవమి వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
- తిగుళ్ల గ్రామంలో మిన్నంటిన
- సీతారాముల కల్యాణోత్సవం వేడుకలు
- రాయిలాపూర్, ప్రగతి ధర్మారం, తొనిగండ్ల, వెంకటాపూర్ ఆర్, అక్కన్నపేట తదితర గ్రామాల్లో ఘనంగా ఉత్సవాలు





**రామాయంపేట, మార్చి 27 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా శ్రీ రామనవమి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. పట్టణంలోని పాండవుల చెరువు కట్టపై వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం సీతారాముల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కమనీయ ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ:

రామాయంపేట ఉమ్మడి మండల పరిధిలోని రాయిలాపూర్, ఆర్. తొనిగండ్ల వెంకటాపూర్, ప్రగతి ధర్మారం, దామరచెరువు, అక్కన్నపేట తదితర గ్రామాల్లో సైతం సీతారాముల కల్యాణం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. గ్రామాల్లోని ఆలయాలన్నీ ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లాయి. కల్యాణోత్సవంలో పలువురు దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు.

### తిగుళ్లలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

జగదేవపూర్ మండలం తిగుళ్ల గ్రామంలోని శ్రీ బావా నంద క్షేత్రము రామలింగేశ్వర ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా జరిగాయి. వేద పండితులు అప్పాల విట్టల్ శర్మ ఆధ్వర్యంలో కళ్యాణం కమనీయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిగుళ్ల ఫణీంద్ర శర్మ-జయశ్రీ,

### సీతారామ శర్మ –విధాత్రి దంపతులు

పూజా కార్యక్రమంలో కూర్చుని సీతారాముల కళ్యాణం నిర్వహించారు. గ్రామంలో ఉన్న చాలామంది దంపతులు శ్రీరామ కళ్యాణోత్సవములో పాల్గొన్నారు. అంతకు ముందు రోజుగురువారం నా డు అర్చకులు శాస్త్రోక్తంగా కొట్నం, పుణ్యాహవాచనం కార్యక్రమాలు నిర్వహించగా, శుక్రవారం ఆలయ ప్రాంగణంలో కల్యాణ మహోత్సవం సాగింది.

### ప్రముఖుల సందర్శన..

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వేర్వేరుగా ఈ కల్యాణోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, మాజీ కౌన్సిలర్ దీమే యాదగిరి, బండారి మహేందర్ రెడ్డి, వెంకు వారి శ్రీధర్ రెడ్డి, వెంకు గారి రాజిరెడ్డి, రాజు, ఉపసర్పంచ్ అనురాధ నరేష్, పాలకవర్గ సభ్యులు రేవతి, స్వామి, కీసరి నాగరాణి రాజ గౌడ్, రాచపల్లి ఎల్లం, అక్షిత, గ్రామ పెద్దలు వెంకు గారి మధుసూదన్ రెడ్డి, సిద్ధరాం రెడ్డి, మోహన్ రెడ్డి, వెంకు వారి దుర్గారెడ్డి, వెంకటరెడ్డి, వేంకు గారి రాంరెడ్డి, ధ్యవడి సిద్ధిరామిరెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# కల్యాణ వైభోగమే

- కన్నుల పండువగా శ్రీ సీతారామచంద్రుల కల్యాణం
- వీక్షించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు
- ఉదయం నుంచే కిటకిటాలాడిన ఆలయాలు
- పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ పద్మాదేవేందర్ రెడ్డి దంపతులు
- స్వామివారి దర్శించుకున్న జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు
- మార్మోగిన రామా నామస్మరణ
- మెదక్ జిల్లా వ్యాప్తంగా వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



**మెదక్ ప్రతినిధి, మార్చి27(సిరి న్యూస్)** తీరొక్క పందిళ్లు.. మేళతాళాల చప్పుళ్లు... ఎదుర్కోళ్లు, పూజారుల వేద మంత్రాలు... భక్తుల జయజయధ్యానాల నడుమ శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి అన్ని ఆలయాల వద్ద భక్తులు బారులు తీరగా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణం నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కల్యాణం అనంతరం స్వామివారి తలంబ్రాల కోసం పోటీ పడ్డారు. మెదక్ లోని శ్రీ కోదండ రామాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని దేవతామూర్తులకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్రెడ్డి పాల్గొని స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమస్త మానవాళికి ఆదర్శపురుషుడైన జగదభిరాముడి కల్యాణ వేడుకలు కడు రమణీయంగా సాగాయి. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగా వైభవంగా జరిగింది. ముందుగా పల్లకీ సేవలో అమ్మవారిని, స్వామివారిని ఊరేగిస్తూ... మావంశం గొప్పదంటే... మా వంశం గోప్పదని చెప్తూ.. కొందరు రామయ్య వైపు వ రికొందరు సీతమ్మవారి వైపు చేరి ఎదుర్కోళ్ళ వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పీటలపై ప్రతిష్టింపజేశారు. ఆర్చక స్వాములు రక్షాబంధనాలను సీతా అమ్మవారి, రాముల వారి ముంజేతికి అలంకరింపజేశారు. సుముహూర్తం ప్రారంభం కాగానే ఆలయ ఆర్చకులు నారాయణ చార్యులు, నర్సింహా చార్యులు, వెంకట చార్యులు,వేద పండితులు వైద్య శ్రీనివాస్ శర్మ, కృష్ణారావు, శ్రీవాండ్ల కృష్ణమూర్తి , దమన్నగారి ప్రసాద్, రాయి కోటి పండిత్ రావు, శ్రీవాండ్ల సాయిబాబా, లక్ష్మణరావు, శ్రీనివాస్ చారి మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణం నయనానందకరంగా సాగింది. ఈ మహాకత్రవును వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసింది. భజన మండలి ఆలపించిన భక్తి గీతాలతో ప్రాంగణమంతా రామనామ స్మరణతో భక్తి పారవశ్యంతో మార్మోగింది. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవతామూర్తులకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి, పూజలో పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్రెడ్డి దంపతులు కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. స్వామి వారిని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నేత కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అధ్యక్షులు బండ నరేందర్ తదితరులు ఏర్పాట్లు చేశారు. పట్టణ సీఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు తోడుపునూరి చంద్రపాల్, మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్లు గంగా మణి, హరిత, లక్ష్మీ, రాజమణి, వెంకటరమణ, ఆంజనేయులు, శివరామ కృష్ణ, రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు యాచం బాల్ రాజ్ నగరం మల్లేశం నందిని శ్రీనివాస్, పురుషోత్తం, సకిలం శ్రీనివాస్, బద్రినాథ్, గోపాలకృష్ణ, మాజీ కౌన్సిలర్లు వివిధ పార్టీ నేతలు, పెద్దఎత్తున భక్తులు, ప్రముఖులు తధితరులు పాల్గొన్నారు.









# ఘనంగా రాముల వారి కళ్యాణ మహోత్సవం

- ఏడుపాయల ఆలయం తరఫున పట్టు వస్త్రాలు సమర్పణ

**పాపన్నపేట్ మార్చి 27 సిరి న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహించారు. మండల పరిధిలోని నాగుసానిపల్లి గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు. శ్రీ మురళీకృష్ణ దేవాలయం నుండి సీతారాముల మూర్తుల విగ్రహాలను పల్లకిపై ఊరేగిస్తూ గ్రామంలోకి తీసుకువచ్చారు. ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. గ్రామంలో గల హనుమాన్ దేవాలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండగ జరిగింది. కళ్యాణ మహోత్సవంలో ఎర్రం రవీందర్,సంగీత దంపతులు స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్ శర్మ పార్థుశర్మ, శ్యామ్ సుందర్ శర్మ, సూర్య శ్రీనివాస్, దండం సుశీల, సిరాజ్, పార్స నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, సంజీవరెడ్డి, దండం దుర్గేష్, విష్ణువర్ధన్ రెడ్డి సాయిబాబా దయానంద రెడ్డి మహేందర్, బొమ్మ ప్రసాద్, రాజు, వాలి రమేష్, అశోక్, నగేష్, నరేందర్ రెడ్డి, గ్రామస్తులు యువకులు, పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు.











# దశాబ్దాల నిరీక్షణకు తెర !?

- జనరల్ వైపు ఆందోల్ నియోజకవర్గం
- 59 ఏళ్లుగా ఎస్సీ రిజర్వుడ్
- రిజర్వేషన్ నుంచి విముక్తి పొందేనా ?
- ఆందోల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం
- రిజర్వేషన్ ముగింపు వార్తలతో హర్షాతిరేకాలు




**అందోలు, మార్చి 27, (సిరి న్యూస్ )**: రాజకీయ వర్గాల్లో నియోజకవర్గాల పునర్విభజన హట్ టాపిక్‌గా మారింది. రానున్న సాధారణ ఎన్నికలకు ముందే డీ లిమిటేషన్ జరుగుతుందనే సమాచారంతో చిన్నా, పెద్దా తేడా లేకుండా రాజకీయ నాయకులు పునర్విభజన గురించే చర్చ జరుగుతుంది. రాష్ట్రంలో 2011 జనాభ ప్రాతిపదికన పునర్విభజన జరిగితే సంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తుండగా అందులో 59 ఏళ్లుగా ఎస్సీ రిజర్వుడుగా ఉన్న అందోలు జనరల్ గా మారనుందని స్థానికులు అంచనా వేస్తున్నారు.

### ఏనోట విన్నా డీలిమిటేషన్ మాటే...

.దాదాపు ఆరు దశాబ్దాలుగా రిజర్వేషన్ కారణంగా పోటీకి దూరమైన స్థానిక నేతలు ఇప్పుడు అవకాశాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.డిలిమిటేషన్ నేపథ్యంలో అందోలు స్థితి మారొచ్చన్న సంకేతాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.జనరల్‌గా మారితే స్థానిక నాయకత్వానికి కొత్త దారి తెరుచుకుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మార్పు జరిగితే నియోజకవర్గ రాజకీయాల్లో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడకపోయినా, వస్తున్న వార్తలు మాత్రం స్థానికుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నాయి. ఇప్పుడు అందరి చూపు డిలిమిటేషన్ ప్రక్రియపై నిలిచింది .

### 2009లో డీలిమిటేషన్ జరిగినా

2009 ఎన్నికలకు ముందు నియోజకవర్గాల పునర్విభజన జరిగినా అందోలు నియోజకవర్గం రిజర్వేషన్‌లో మాత్రం మార్పు జరగలేదు. అందుకు కారణం నియోజకవర్గం పరిధిలోకి కొత్తగా రాయికోడ్, టేక్మాల్ మండలాలు చేరికతో ఎస్సీ జనాభ పెరడగడంతో అందోలు ఎస్సీ రిజర్వుడుగానే ఉంది. ఈ సారి జరిగే పునర్విభజనలో నియోజకవర్గం పరిధిలోకి కేవలం అందోలు, పుల్కల్, చౌటకూర్, హత్నూర, అల్లాదుర్గం, వట్‌పల్లి మండలాలు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోకి రాయికోడ్ మండలం, సంగారెడ్డి నియోజకవర్గం పరిధిలోకి మునిపల్లి మండలాలు కలిపే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. నారాయణఖేడ్ పరిధిలోకి రేగోడ్ మండలం కలిపే అవకాశం ఉందని అంటున్నారు.

### రిజర్వేషన్ మారినా...

అందోలు నియోజకవర్గంలో రిజర్వేషన్ మారినా కాంగ్రేస్ పార్టీలో మాత్రం ప్రస్తుత మంత్రి దామోదర రాజనర్సింహ హవా కొనసాగనుంది. నియోజకవర్గంలో కనీసం ద్వితీయ శ్రేణి నాయకుడిగా కూడా ఎదిగిన నాయకుడు కనిపించకపోవడం విశేషం. ఇప్పటి వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన ఆయనకే నియోజకవర్గంపై పట్టు ఉంది. ఆయన అనుకున్న వ్యక్తియే పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. జనరల్ అయినా ఆయన లేదా ఆయన కూతురే ఎన్నికల్లో పోటీ చేయవచ్చునన్న మాటలు వినబడుతున్నాయి. పార్టీలో ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన నాయకుడు కనిపించకపోవడం విశేషం.

### ఇప్పటి వరకు ఎన్నికైన అందోల్ శాసనసభ్యులు

- 1952 వెంకట రాజేశ్వర జ్యోషి (కాంగ్రెస్)
- 1957 బస్వ మాణయ్య (స్వతంత్ర)
- 1962 ఎస్. లక్ష్మదేవి (కాంగ్రెస్)
- 1967 రాజనర్సింహ (కాంగ్రెస్)
- 1972 రాజనర్సింహ (కాంగ్రెస్)
- 1978 రాజనర్సింహ (కాంగ్రెస్)
- 1983 హెచ్.లక్ష్మణ్ జీ (కాంగ్రెస్)
- 1985 మల్యాల రాజయ్య (టీడీపీ)
- 1989 దామోదర్ (కాంగ్రెస్)
- 1994 మల్యాల రాజయ్య (టీడీపీ)
- 1998 పి.బాబూమోహన్ (టీడీపీ)
- 1999 పి.బాబూమోహన్ (టీడీపీ)
- 2004 దామోదర్ (కాంగ్రెస్)
- 2009 దామోదర్ (కాంగ్రెస్)
- 2014 బాబూమోహన్ (టీఆర్ఎస్)
- 2018 క్రాంతి కిరణ్ (టిఆర్ఎస్)
- 2023 దామోదర రాజనర్సింహ (కాంగ్రేస్)





# అంబరాన్నంటిన సీతారాముల కళ్యాణం

- తనివితీరా వీక్షించిన భక్త జనం
- భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- అంగడిపేట ఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి గ్రామ సర్పంచ్ పట్టు వస్త్రాల సమర్పణ

**వెల్దుర్తి,మార్చి27, (సిరి న్యూస్):**< మండల కేంద్రం వెల్దుర్తి తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వెల్దుర్తి పట్టణంలో గల విఠలేశ్వర ఆలయం వద్ద సంప్రదాయబద్ధంగా సాగిన వివాహ తంతు భక్తజనాన్ని పులకింపజేసింది. ఉదయం గణపతి పూజ, పుణ్యహ వచనం, కళ్యాణ మహోత్సవం అనంతరం ఓడి బియ్యం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలు ఘనంగా కొనసాగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదన్న కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అంగడిపేట ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రవణ్ కుమార్ లు సమర్పించారు. కళ్యాణం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శోభయాత్ర, అలాగే బోనాలు,రథ మహోత్సవం ఊరేగింపు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించిన భక్తజనం ఆలయ కమిటీని అభినందించారు.

# వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం..



**నర్సాపూర్ మార్చి 27 (సిరి న్యూస్)**<శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని నర్సాపూర్ మండలం సీతారాంపూర్ గ్రామం రామాలయంలో భక్తుల హర్షధ్వానాల మధ్య, మంగళ వాయిద్యాల నాదంతో, పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య అభిజిత్ లగ్నంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. హరికృష్ణ పంతులు కుటుంబ సభ్యులతో వేడుకగా బయలుదేరి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు తరలి వచ్చారు. ఆలయంలో, ఆధ్యాత్మిక వాతావరణం మరింత పులకరించింది. అనంతరం బండ్ల ఊరేగింపు కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కమనీయం.. రామణీయం.. కళ్యాణం



**ఝరాసంఘం, మార్చ్27{సిరిన్యూస్}** బాజా భజంత్రీల మేళ తాళాలతతో శుక్రవారం రోజున శ్రీరామనవమి మహోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఏడాకులపల్లి, ఝరాసంఘం, కుప్పానగర్, కక్కార్వాడ,ఎల్గొయి,చిలపల్లి,కుడిసంఘం, నర్సాపూర్ జీర్లపల్లి తో పాటు పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ నిర్వహించడం జరిగింది. భక్తులు ఈ సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి తండోప తండాలుగా హాజరు కావడం జరిగింది. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో భక్తులు సీతారాములను పల్లకిలో ఊరేగిస్తూ ఊర్లో గల ప్రతి వాడగుండా తిరుగుతూ ప్రజల పూజలు అందుకున్నారు. ఆ తర్వాత హనుమాన్ మందిర్ వద్ద కల్యాణం నిర్వహించారు.స్వామివారిని దర్శించుకొని తాము కోరిన కోరికలను తీరుస్తున్నందుకు భక్తులందరూ చాలా సంతోషంగా ప్రతి సంవత్సరం కూడా సీతారాముల కల్యాణ మహోత్సవానికి తమకు తోచిన సహకారాలు అందిస్తూ ఈ సీతారాముల కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు,కళ్యాణం అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

**ఆదర్శప్రాయుడు.. శ్రీరాముడు: మల్లయ్యగిరి మహారాజ్**

శ్రీరాముడి జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శం ఎందుకంటే తండ్రి తన పిన తల్లికి ఇచ్చిన మాట కొరకు పదునాలుగు సంవత్సరాలు అరణ్యవాసం పొంది ఎన్నో కష్టాలు అనుభవించిన కూడా తండ్రిని ఒక మాటకూడా అనడు, అలాగే వాలిని చాటుగా హతమార్చిన కూడా అది కేవలం ధర్మం కోసమే ఎందుకంటే వాలి తన సొంత తమ్ముడిని ఓడించి తమ్ముడి భార్యతో అసభ్యంగా ప్రవర్తిస్తాడు కాబట్టి వాలిని రాముడు చాటుగా హతమార్చడం ధర్మమే.శ్రీరాముడిని 'ధర్మవీరుడు' అని పిలవడం వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయన జీవితాంతం ధర్మాన్ని వీడకుండా, ఎన్ని కష్టాలు ఎదురైనా సత్యనిష్ఠతో మెలగడమే.అలాగే శ్రీ రాముడి సోదరులు కూడా అయన మాట జవదాటకుండా నడుచుకున్నారు, వారిని ఆదర్శంగా తీసుకుంటే అన్నదమ్ముల మధ్య గోడవలుండవు ఉమ్మడి గా ఉంటే సమాజంలో వారికంటూ ఒక గౌరవ మర్యాదలుంటాయి. కాబట్టి శ్రీరాముడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని భక్తులనుద్దేశించి శ్రీ మల్లయ్యగిరి మహారాజ్ గారు ఉపదేశం చేశారు



# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

- జోగిపేట దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం
- వందలాదిగా తరలివచ్చిన భక్తులు, మహిళలు



**అందోలు, మార్చి 27, (సిరిన్యూస్):** శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం జోగిపేట పట్టణంలోని పబ్బతి హనుమాన్, వీరహనుమాన్, శ్రీ రామాలయాల వద్ద శ్రీ సీతారాముల కల్యాణంను వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య కల్యాణ వేడుకను చేపట్టారు. పట్టణంలోని పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద అందోలు -జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు -రాధిక దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించగా చైర్మన్ కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్యలతో పాటు వేలాది మంది మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ఒక్కరోజు ముందుగానే ఆలయ ప్రాంగణంలో భారీగా ఏర్పాట్లు చేశారు. వేలాది మంది భక్తులు కళ్యాణానికి హాజరు కాగా, వారికి ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. వైస్‌చైర్మన్ చిట్టిబాబు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. వీర హనుమాన్ దేవాలయంలో కౌన్సిలర్‌లు పట్లోళ్ల శ్రీనివాస్, కొశికె రాజశేఖర్, వ్యాపారి కిరణ్ దంపతులు కల్యాణాన్ని జరిపించారు. శ్రీ రామాలయం వద్ద పండితులు రమణ ఆధ్వర్యంలో కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆయా దేవాలయాల వద్దకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఫోటో: జోగిపేటలో సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# ఆవుల రాజు రెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ



**నర్సాపూర్ మార్చి 27 (సిరి న్యూస్)**నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్రంలోని కొల్లూరు శ్రీ మూకాంబి కాదేవి ఆలయంను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్ ఆధ్వర్యంలో తమ గృహంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఆపదలో ఆదుకునే వ్యక్తి నిరంతరం కార్యకర్తల మధ్య ఉంటూ వారి యోగక్షేమాలను కార్యకర్తల ప్రజల అవసరాలను తీర్చడంలో ముందుండే నాయకుడు ఆవుల రాజిరెడ్డి అని గత ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటిసారి పోటీ చేసి అతి తక్కువ కాలంలో నియోజకవర్గ ప్రజల మన్నలను పొందిన వ్యక్తి ఆవుల రాజిరెడ్డి అని నాయకులు కొనియాడారు నియోజకవర్గానికి అభివృద్ధికి తన వంతుగా నిధులు తీసుకురావడంలో కృషి చేస్తున్నారని అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంతారం కౌన్సిలర్ అంతారం సుధీర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ఇలియాజ్, నాయకులు క్రాంతి , రాజేశ్వర్ , సిద్దు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

**NSUI నాయకులు పండ్లు పంపిణీ**

రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో NSUI నాయకులు హరీష్ వర్ధన్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ,ఆయన ప్రజాసేవ మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో NSUI నాయకులు ప్రభులింగం, యాదుల్, తేజ,విష్ణు,నితీష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవానికి

# హరీష్ రావు ప్రత్యేక కానుక



- శ్రీరామ నవమి శుభ దినాన... ప్రతి నోట రామ నామ స్మరణం
- సిద్దిపేట నియోజకవర్గం లోని 60 దేవాలయాలకు శ్రీరామ నవమి కళ్యాణోత్సవ కానుక గా ఫల పుష్పాలు పంపించిన హరీష్ రావు
- సిద్దిపేట పట్టణం లోని 30 ఆలయాలకు, రూరల్ మండలాల లో 30 ఆలయాలకు హరీష్ రావు తరుపున సమర్పించిన కౌన్సిలర్స్ పార్టీనాయకులు

**సిద్దిపేట మార్చి 27 (సిరి న్యూస్)**సిద్దిపేట నియోజకవర్గం లో దాదాపు 60 దేవాలయాలకి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తరుపున శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవం కు కానుక గా ఫల పుష్పాలు సమర్పించిన పార్టీ శ్రేణులు నాయకులు... సిద్దిపేట నియోజకవర్గం లో శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాల్లో భక్తి పరవశ్యం వెల్లి విరిసింది..శ్రీ రామనామ స్మరణ తో కళకళ లాడింది.. సిద్దిపేట పట్టణం లోని రామాలయం, పంచముఖ హనుమాన్ దేవాలయం, గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం, శ్రీరామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయం, పట్టణం లోని పలు దేవాలయాలకి ఫల పుష్పాలు సమర్పించారు.. పట్టణం లో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, వైస్ చైర్మన్ కనకరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి కవిత దంపతులు, సీనియర్ నాయకులు మచ్చ వేణు గోపాల్ రెడ్డి, పాల సాయిరాం, యూత్ అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి,వివిధ వార్డ్ లోని కౌన్సిలర్స్ తదితరులు ఆలయాల్లో హరీష్ రావు పంపించిన కానుక ను సమర్పించారు.. చిన్నకోడూరు మండలంలోని అల్లిపూర్, మైలారం, కమ్మర్లపల్లి, మేడిపల్లి, సలేంద్రి, మాచాపూర్, చంద్లాపూర్, గోనెపల్లి మరియు చిన్నకోడూరు గ్రామాలలోని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఫల పుష్పాలు అందజేసిన.. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, కాల్వ ఎల్లయ్య, కీసర పాపయ్య, కాముని ఉమేష్ చంద్ర, మరియు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, మండల సీనియర్ నాయకులు, యువజన విద్యార్థి విభాగం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.. నంగునూర్ మండలం లోని పలు గ్రామాల్లో జరిగిన శ్రీరామ నవమి శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యానోత్సవానికి హరీష్ రావు కానుక ఫల పుష్పాలు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమిరెడ్డి, సారయ్య,సీనియర్ నాయకులు కిష్టా రెడ్డి తదితరులు ఆలయాలకు సమర్పించారు...

# 9 తులాల బంగారం దొరికింది



**తూప్రాన్ మార్చ్ 27 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు అనే వ్యక్తి శుక్రవారం రోజు అల్లాపూర్ నుండి శివంపేట్ మండలం శభాష్ పల్లి గ్రామం తన కూతురు ఇంటికి వెళుతున్న సమయంలో తన వెంట తీసుకు వెళ్తున్న 9 తులాల బంగారు ఆభరణాలు హైదర్ గూడ బైపాస్ బ్రిడ్జ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద పడిపోవడంతో పక్కనే ఉన్న టీ స్టాల్ యజమాని తీసుకున్నట్టు సీసీ కెమెరా ఆధారంగా గుర్తించిన పోలీసులు డయల్ 100 ద్వారా సమాచారం అందగా బ్రాహ్మణపల్లి రైల్వే గేట్ సమీపంలో ఒక వ్యక్తి తన బ్యాగ్‌ను పోగొట్టుకున్నట్లు అందులో 9 తులాల బంగారు ఆభరణాలు ఉన్నట్లు చెప్పడంతో వెంటనే తూప్రాన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించాగ ప్రాథమిక విచారణలో ఫిర్యాదుదారు మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తూ బ్యాగ్‌ను సైడ్ హ్యాండిల్‌కు వేసుకుని తీసుకెళ్తుండగా అది ప్రమాదవశాత్తు కింద పడడం గమనించిన పోలీసులు వెంటనే సీసీ కెమెరాలను పరిశీలించి గా బ్యాగ్ హైదర్ గూడ బైపాస్ బ్రిడ్జ స్పీడ్ బ్రేకర్ వద్ద పడిపోయినట్లు అక్కడి నుండి ఒక వ్యక్తి దాన్ని తీసుకున్నట్లు గుర్తించారు తక్షణమే ఆ వ్యక్తిని పోలీసులు గుర్తించి అతని వద్దకు వెళ్లగా తన వద్ద ఒక బ్యాగ్ ఉన్నదని పోలీసు వారికి ఇవ్వగా బ్యాగును పరిశీలించగా అందులో ఉన్న 9 తులాల రెండు బంగారు చైన్‌లను స్వాధీనం చేసుకుని యజమానికి అప్పగించినా తూప్రాన్ పోలీసులు సమాచారం అందిన వెంటనే స్పందించి చురుకుగా సమర్ధవంతంగా విచారణ జరిపి కేవలం ఒక గంటలోనే మొత్తం ఆస్తిని రికవరీ చేసిన పోలీసులు ఈ సందర్భంగా తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సిఐ రంగా కృష్ణ గౌడ్ ను ఎస్ఐ గంగరాజు ను పోలీసు సిబ్బందిని అభినందించారు..



# ఇసుక కావలసినవారు యాప్ ద్వారా తీసుకొనవలెను




**కొల్చారం, మార్చి 26, (సిరి న్యూస్)** జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గురువారం సాయంత్రము 7 గంటలకు మండలములో గల ఇసుక రీచ్లు కొంగోడు, తుక్కాపూర్ ప్రాంతాములలో పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాస చారి అన్నారు. ఇసుకను దొంగతనముగా ట్రాక్టర్ల ద్వారా కానీ తిప్పర్ల ద్వారా అనుమతి లేకుండా తీసుకోవడము నేరము ఎవరికైనా ఇసుక అవసరం గల వారు నేరుగా తహసీల్దార్ కానీ, సంబంధిత పంచాయతీ సెక్రటరీని కలిసి ప్రభుత్వాము ప్రవేశ పెట్టిన ఇసుక యాప్ ద్వారా తీకోవడానికి అవకాశాము ఆయన అన్నారు.ఎవరైన ఇసుక అవసరం గల వారు సంబంధిత అధికారులు ద్వారా మాత్రమే ఇసుక పొందాలన్నరు. అధికారులతో సంప్రదించకుండా అక్రమంగా ఇసుక పొందాలని చుస్తే కఠిన చర్యలు తీసుకొనిబడునని తహసిల్దార్ శ్రీనివాస చారి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకాలపాలపై సమాచారం ఇవ్వాలని కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినొద్దిన్ ప్రజలను కోరారు.



పటాన్ చెరు లో అంగరంగ వైభవంగా

# శ్రీ సీతారాముల కళ్యాణం

- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు
- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు
- నియోజకవర్గంలో నిర్వహించిన పలు కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు, మార్చి 27, (సిరి న్యూస్)** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ప్రఖ్యాత శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో భక్తుల హర్షధ్వానాల మధ్య, మంగళ వాయిద్యాల నాదంతో, పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య అభిజిత్ లగ్నంలో శుక్రవారం మధ్యాహ్నం శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. శుక్రవారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి మేళ తాళాల మధ్య తమ స్వగృహం నుండి వేడుకగా బయలు దేరి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో అర్చకులు సాంప్రదాయబద్ధంగా కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చారు. ఆలయం అందంగా పుష్పాలతో అలంకరించబడగా, ఆధ్యాత్మిక వాతావరణం మరింత పులకరించింది. ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనలకు అనుగుణంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పటాన్ చెరు పట్టణం మొత్తాన్ని విద్యుత్ దీపాలతో, సీతారాముల చిత్రాలతో, పుష్పాల అలంకరణలతో ఆధ్యాత్మిక వైభవాన్ని సృష్టించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని బండలగూడ, పంచముఖి హనుమాన్, శ్రీ రామ్ నగర్, శాంతినగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాలలో ఏర్పాటు చేసిన సీతారాముల కళ్యాణ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోదండ రామాలయం లో జరిగిన కళ్యాణ మహోత్సవంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీరామ నవమి సందర్భంగా డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, వేల సంఖ్యలో భక్తులు సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయించడం జరిగిందని తెలిపారు. ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శివంపేటలో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక



**శివంపేట. మార్చి 27 (సిరి న్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధి పురాతన దేవాలయమైన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం. కోదండ రామస్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల మధ్య రంగురంగుల పుష్పాలతో అలంకరించిన కళ్యాణ మండపంపై అభిజిత్ లగ్నంలో కల్యాణ వేడుక ప్రారంభించారు. వేద పండితులు శాస్త్రుల పురుషోత్తమ శర్మ, వామన శర్మ రాఘవేంద్ర శర్మ, శ్యామ్ సుందర్ శర్మ మరియు కోదండరామ స్వామి దేవాలయ పూజారి చందు ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సుమారుగా 1500 మందికి భక్తుల సౌకర్యార్థం స్థానిక గ్రామ సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, మరియు ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవ వేడుకకు వచ్చిన భక్తులకు చలువ పందిరి మంచినీటి సౌకర్యం తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ తెరాస అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు శ్రీకోదండరామస్వామి భక్తులు తదితరులు కల్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా శిశుమందిర్ విద్యాపీఠ ఆవిర్భావ దినోత్సవం

**పెద్ద శంకరంపేట, మార్చి 27, (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఆచార్యులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్రమ శిక్షణ, దేశభక్తి, జాతీయ భావంతో కూడిన విద్యను శిశు మందిరాలలో అందించడం జరుగుతుందన్నారు. శ్రీ రామ నవమి పండుగ రోజున శ్రీ సరస్వతి విద్యా పీఠం స్థాపించారన్నారు. శిశు మందిరాల యొక్క విశిష్టత గురించి వివరించారు. అనంతరం పప్పు, పచ్చడి, విద్యార్థులకు పెద్దలందరి కీ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాదిగారి గంగాధర్, క్రాంతి లాల్,. ప్రబంధ కారుని సభ్యులు పున్నయ్య, జస్వంత్, టి రవీందర్. రవి వర్మ, రాము, ఆచార్యులు జైహింద్ రెడ్డి, శ్రీనివాస్, మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు..

## ఘనంగా సీతారాముల కళ్యాణం




**సిరి న్యూస్ జిన్నారం** బొల్లారం డివిజన్ పరిధిలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక బాలాజీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నాయకులు చంద్ర రెడ్డి దంపతులు సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ సీతారాముల కళ్యాణోత్సవములు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పట్టు వస్త్రాలు సమర్పించడం తనకు గొప్ప భాగ్యమని తెలిపారు. సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని సేవలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఆలయ అభివృద్ధికి తాను ఎప్పుడూ సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బొల్లారం భక్తులందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు



**పెద్ద శంకరం పేట, మార్చి 27, (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో వెలసిన శ్రీ సీతరాముల ఆలయం లో శుక్రవారం నాడు శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల స్వామి వారికి నారాయణఖేడ్ శాసనసభ సభ్యులు పి సంజీవ రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గుజ్జరి కనక రాజు, స్వప్న దంపతులు తో పాటు కమిటీ సభ్యులు కందుకూరి రవీందర్, దుష్యంత్, నీలి పద్మ శాలి కుల సంఘాల బాధ్యులు, మాజీ ఎం పీ టీ సీ సభ్యులు వేణు గోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్, పున్నయ్య ముదిరాజ్, పెద్ద శంకరం పేట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాయిని మధు, నారా గౌడ్, సంగమేశ్వర్, బూరుగు పల్లి సర్పంచ్ పెరుమాళ్ గౌడ్, ఆర్ ఎస్ ఎస్ బాధ్యులు రవి వర్మ, సీతా రామా రావు, జై హింద్ రెడ్డి, సతీశ్ గౌడ్. మధు, ఇంకా ఇతర గ్రామాల సర్పంచ్ లు. ప్రజా ప్రతినిధులు, పట్టణ ముక్య నాయకులు 18: కులాల బాధ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా సీతారాముల కళ్యాణం





- తీర్థ ప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమాలు
- డిజె సౌండ్లతో విగ్రహాల ఊరేగింపు

**కొల్చారం మార్చ్ 27 ( సిరి న్యూస్ )** మండల కేంద్రం కొల్చారంలోని శివాలయంలో సీతారాముల కల్యాణం. రంగు రంగుల పూలు, స్వాగత తోరణాలతో పెళ్లి వేడుకకు ముస్తాబైన ముత్యాల ముగ్గులు, తీరొక్కపూలతో అలంకరించిన పెళ్లి. కండక్టర్ జూలకంటి సంగమేశ్వర్ టీం ఆధ్వర్యంలో మండపంలో కల్యాణ క్రతువుకు సిద్ధం కాగా. సిరి కల్యాణపు తిలకం, బుగ్గన చుక్క పాదాలకు పారాణితో వరుడు రామయ్య, కస్తూరి-నామము, పూలజడ, బుగ్గన చుక్కతో వధువు సీతమ్మ తల్లి పెళ్లికి ముస్తాబయి ఆదివారం ఉదయం 9 గం. తిరుకల్యాణ మహోత్సవంతో కల్యాణ క్రతువు ప్రారంభమైంది. ఉదయం 10 గంటల ఎదుర్కోలు మధ్యాహ్నం 12 గంటలకు అభిజిత్ లగ్నంలో రాములోరి పెండ్లి జరిగింది. ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను దంపతులు సమర్పించారు. జూలకంటి మంజుల నాగేందర్, పాల్వంచ విజయ వెంకట్ గౌడ్,వనమాల రాధిక అనిల్, నాంచర్ల వైష్ణవి ప్రణయ్ రెడ్డి నలుగురు దంపతులు కళ్యాణం పై కూర్చోగా గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస్ శర్మ వేద మంత్రముల మధ్య రాములోరి కళ్యాణం కనుల పండువగా జరిగింది. ఉదయం గ్రామ పురోహితులు కొలాచల శ్రీనివాస్ శర్మ ఇంటి నుండి శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలను అఖండ భజనలతో, డిజే సౌండ్ ల మధ్య యువకుల నృత్యలతో, మహిళల కోలాటం ఆడుతూ శివాలయానికి తీసుకొచ్చారు. జూలకంటి సంగమేశ్వర్, సర్పంచ్ దేవన్న గారి శేఖర్, మాజీ సర్పంచ్ రాజగౌడ్,విశ్రాంత ఉపాధ్యాయులు జగదీశ్ చంద్ర, విరయ్య, ఆలయ పూజారి మురళిదర్ పంతులు ,లక్ష్మి నారాయణ, మనోహర్, రాజిరెడ్డి,పాండు రంగా చారి, చౌరి గారి చిన్నరాములు, ప్రభాకర్ ,దశరథ గ్యాస్ కృష్ణ, బాలరాజ్, బొజ్జ వీరేశం, నర్సిములు, వీరేశం, నాగరాజు, నాగయ్య, రామకృష్ణ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్,అశోక్ గౌడ్, రామాగౌడ్, దుర్గ ప్రసాద్ గౌడ్, కిరణ్ గౌడ్,సంతోష్, సంజీవ్ రావు, నాగభూషణం, ఎండ్గుల యాదగిరి,ఆనంద్,ప్రవీణ్,శ్రీనివాస్, అనిల్, ఆంజనేయులు, పోచయ్య, రామాంజం, చంటయ్య,అంజయ్య,పాండ్ర వెంకటేష్, శ్రీనివాస్, రఘు, బాలకిషన్, అశోక్, శ్రీధర్, శ్రీధర్ గౌడ్, సాకేత్, సాయి కిరణ్ రెడ్డి, క్రాంతి కిరణ్, దీక్షిత్, సాయి కిరణ్, ప్రవీణ్, అశోక్ గౌడ్, అంజనేయులు, శ్రీధర్, నాగేందర్, కృష్ణ, శ్రీనివాస్, అనిల్, వెంకటేశం, ప్రవీణ్, చిన్న రాములు, లక్ష్మినారాయణ గౌడ్,, రాజేందర్ గౌడ్, శేఖర్, సంతోష్, రామానుజం, యాదగిరి, నాగరాజు, రఘు రామాచారి, సంతోష్, సిద్ధి రాములు, నర్సిములు, రాయగిరి,వెంకటరమణ, పాండు రంగా చారి, అరుణ్, మహిళలు కోలాటం. భజన వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# బక్రీ చెప్యాలలో ఘనంగా సీతారాముల కళ్యాణం



**సిద్దిపేట మార్చి 27(సిరి న్యూస్ )** సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాలా గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా రాముడి ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి కళ్యాణ వేడుక నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# భక్తి పరవశంలో సాగిన రాములోరి కళ్యాణం

**అమీన్ పూర్ సిరి న్యూస్** అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోనీ వివిధ కాలనీల్లో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగరంగ వైభవంగా రాముల వారి కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు అని అన్నారు. వేదమంత్రాలు నడుమ శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా జరిపారని తెలిపారు. భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వైద్యుల వేధింపులు తట్టుకోలేక

# ఏఎన్ఎం ఆత్మహత్యయత్నం



**వెల్దుర్తి మార్చి 27 (సిరి న్యూస్:** వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పేత్తనం నెలకొంది. ఆస్పత్రిలో ఉన్న మహిళ వైద్యుల వేధింపులు తాళ్లలేక ఓమహిళఎ ఎన్ఎం షుగర్ మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి ఓడిగట్టిన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా సౌజన్య శిరీషలు విధులు నిర్వహిస్తున్నారు.వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రిలో సెకండ్ ఎ ఎన్ఎం గాపనిచేస్తున్న రజినిను అర్ధాంతరంగా మధ్యాహ్నం సమయంలో ఆస్పత్రియుడిసి శ్రీలత మాసాయిపేట బిసబ్ సెంటర్లో సిబ్బంది లేరనితక్షణమే వెళ్లాలని ఆదేశాలు జారీ చేయడంతో విధుల్లో ఇలాంటి వేధింపులు ఏమిటి మనస్థాపానికి గురైన రజిని ఆస్పత్రిలోని ఓ గదిలో గల మెట్ ఫార్విన్ 500 ఎంజి 4 షుగర్ మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది గమనించిన సిబ్బంది రజినీకి కు తాత్కాలిక వైద్యం అందించారు. ఈ విషయమై రజిని మాట్లాడుతూ ఆస్పత్రిలో గత కొద్ది రోజులుగా ఇద్దరి వైద్యులు తన విధి నిర్వహణ విషయంలో చాలా ఇబ్బంది పెడుతున్నారని కంటతడి పెట్టారు.చిన్నఉద్యోగంమీదే బ్రతికే తాను వైద్యుల వేధింపులు భరించలేక గత కొద్ది రోజులుగా తీవ్ర మనస్తవం చెందానని 1అయినప్పటికీ వైద్యులతీరు ఇబ్బందులు తాళలేకఆత్మహత్య చేసుకోనిచనిపోవాలని నిర్ణయించుకున్నాననీ ఆమె తెలిపారు. వెల్దుర్తి ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మహిళ డాక్టర్లు సిబ్బందిని చాలా వేధిస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి.వైద్యుల వేధింపులు భరించలేక ఇక్కడ పని చేసిన ఓఎఎన్ఎం తనఉద్యోగం మానేసినట్లు తెలిసింది అలాగే సిబ్బంది కూడా వైద్యులు పెట్టే ఇబ్బందులు బయటకు చెప్పకుండా సెలవు పై లేదా బదిలీలు చేసుకోవాలని ఆలోచనలో ఉన్నట్లు ఆస్పత్రిలో పనిచేసే కొందరు సిబ్బంది తెలిపారు. జిల్లా వైద్య శాఖ యంత్రాంగం ఆసుపత్రిలో సిబ్బందిని వేధిస్తున్న డాక్టర్ల తీరూ పై విచారణ జరిపిచర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఎఎన్ఎంకు మెరుగైన చికిత్స అందించేందుకు 108 అంబులెన్స్ లో మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# చేపల కావలి వెళ్లి మత్స్యకారుడు మృతి

**హత్నూర, మర్చి 27,(సిరి న్యూస్)** చేపల కావలి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన హత్నూరలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, హత్నూర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రామే సత్యనారాయణ (46) బుధవారం సాయంత్రం భోజనం చేసిన అనంతరం చాకిచెరువు వద్ద చేపల కావలికి వెళుతున్నానని కుటుంబీకులకు తెలిపి ఇంట్లో నుండి వెళ్ళాడు. గురువారం తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబీకులు తెలిసినవారు బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. శుక్రవారం తెల్లవారుజామున చాకిచెరువులో సత్యనారాయణ శవమై తేలి ఉండడంతో కుటుంబీకులు వెళ్లి మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి భార్య సక్కుబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు